నీకెంత ధైర్యం మాయింట్లో చేరి మా ఆడవాళ్ళమీద చెయ్యివేస్తావురా — చూడు నిన్నేంచేస్తాను."అంటూ ముందుకు వురికి రజియాని నానుంచి మోటుగాలాగి బండ బూతులు తిడ్తూ రజియా జుట్టుపట్టుకుని "అసలు దీన్ని చంపాలి ముందు చదువు పేరుతో చేస్తున్న పని యిదన్నమాట"అన్నాడు. వెంటనే నేను ముందుకు వరిగి రజియాని నావైపులాక్కుని "ఆగండి, రజియాని ఏమి అనద్దు - రజియాని ఏమన్నా చేస్తే మాటదక్కదు జాగ్రత్త" గంభీరంగా అన్నాను.

"ఎవడ్రానీవు రజియా మొగుడివా నన్నే బెదరిస్తున్నావు.

"అవును - రజియాని నేను పెళ్ళి చేసుకుంటాను. రజియా యిప్పుడు నాతో వస్తూంది. స్థిరంగా అని-పదరజియా "వెడదాం" అన్నాను గభీరంగా-రజియా అన్న ఏమిట్రా పెళ్ళిచేసుకుంటావా-ఎవడ్రా నీవు-రజియా ఎవరో తెలుసా నా చెల్లెలు, యింట్లోంచి కదిలిందో వళ్ళు విరగ్గొడత- పద లోపలికి నీ పని చెపుతా-' అంటు మళ్ళీ కలియబడ్డాడు- నా ఆగ్రహం హద్దులు దాటింది-'ఎయ్ మిష్టర్-ఇందాకటినించి చూస్తున్న-చదువుకున్న వాడిలా ప్రవర్తించటం లేదు-కాస్త మర్యాద యిచ్చి మాట్లాడు-రజియా నీ చెల్లెలు అవచ్చుగాని రజియా నా కాబోయే భార్య కూడ అన్న విషయం మరిచిపోకు-రజియా మైనారిటీకాదు. ఆమె యిష్టం వచ్చిన పెళ్ళి చేసుకొనే హక్కు ఆమెకుంది. ఇద్దరం రిజిష్ట్రార్ ఆఫీసులో పెళ్ళి చేసుకుంటాం. మా పెళ్ళి కాదనే అధికారం నీకు లేదు. అనవసరంగా గొడవ చేస్తే పోలీసులను పిలిచి ఆమెని హింసిస్తున్నావని చెప్పి జైల్లో తోయిస్తా జాగ్రత్త నా దారికి అడ్డు రాకు- మర్యాదయిచ్చి పుచ్చుకో, నీ చెల్లెలిమీద, ఆమె భవిష్యత్తు మీద అంత శ్రద్ధా శక్తులు వుంటే వచ్చి పెళ్ళి జరిపించి ఆశీర్వదించి వెళ్ళు- అంతకంటె రజియామీద నీకేం హక్కు-లేదు- దారి వదులు- తీక్షణంగా అన్నాను- రజియా అన్న కోపంతో ఏదో అనబోతుంటే బంధువు గాబోలు ఎవరో ముసలి అతను ముందుకు వచ్చి అతని బుజం పట్టుకుని అపుతూ "ఆగు నసీర్, తొందరపడకు అసలు సంగతి తెల్సుకుందాం" అంటూ శాంతపరిచాడు. నా వంక తిరిగి "అసలు నువ్వెవరు- రజియాకి, నీకు సంబంధం ఏమిటి- నీ వూరు పేరు అన్నీ చెప్పు" అన్నాడు ముసలతను. నేను క్లుప్తంగా నాగురించి, నా చదువు, రజియాతో పరిచయం చెప్పి "రజియా, నేను ప్రేమించుకున్నాం, పెళ్ళి చేసుకుంటాం" అని చెప్పాను. ముసలతను అంతా విని "రజియా ముస్లిమ్, నీవు

హిందూ, ఈ పెళ్ళి ఎలా జరుగుతుందనుకున్నావు– నీవాళ్ళు ఒప్పుకుంటారా– అసలు రజియాని నీవు పెళ్ళిచేసుకుంటావని మాకేం నమ్మకం?" అనుమానంగా అడిగాడు।

"కుల మతాల ప్రసక్తి నాకు లేదు– మావాళ్ళు ఒప్పుకోరు. కాని రజియా కోసం వాళ్ళని ధిక్కరించగలను- నా బ్రతుకు నేను బ్రతకగలను– రజియాని పెళ్ళి చేసుకుంటానో లేదోనని మీ కనుమానం వుంటే యీ క్షణంలోనే మీ అందరూ కలసి పెళ్ళి జరిపించండి" అన్నాను దృఢంగా.

"వీల్లేదు– రజియా హిందూని పెళ్ళాడడానికి వీలులేదు – అసలు మా బావ మరిదితో రజియాకి పెళ్ళి కుదిరిపోయింది – మాటిచ్చేశాను" అరిచాడు అన్నయ్య.

ఆ మాటకి రజియా చురుక్కున తీక్షణంగా చూసింది. అంతదాకా వచ్చాక ఆమె అన్నకి భయపడాల్సింది కనపడలేదు – పక్కన నేను అండగా వున్నాననీ గాబోలు–

"వాడా, ఆ తాగుబోతు, ముండలముఠాకోరుని నేను చచ్చినా పెళ్ళాడను అన్నయ్యా – పాపం నీకు ఎప్పుడూ చెల్లెలిమీద లేని అభిమానం యిప్పుడు మాత్రం ఎందుకు– ఏనాడు అన్నగా బాధ్యత నెరవేర్చని నీకు నాపెళ్ళి బాధ్యతా అనవసరం. నీవు వదిన కలిసి ఆ రౌడీకి నన్ను కట్టబెట్టి వాడి దగ్గరనించి డబ్బులాగాలని చూస్తు న్నావని నాకు తెలుసు–నా కంఠంలో ప్రాణం వుండగా చేసుకోను నా పెళ్ళినాయిష్టం వచ్చినవాడితో చేసుకొనే హక్కు నాకుంది.' తీక్షణంగా చూస్తూ తెగేసి చెప్పింది. అన్న మొహంలో రక్తం పొంగింది.

"నీకెంత ధైర్యం–నీవు వీడ్ని ఎలా పెళ్ళాడతావో చూస్తాను–" బుస కొట్టాడు.

"చూడు బాగా చూడు–ఇదంతా చెల్లెలిమీద ప్రేమ కాదని, నీయింట్లో దాసీగా వుంచుకోడానికి దొరికిన అవకాశం యిలా చెయ్యి జారిపోతుందని। నాపెళ్ళిద్వారా వచ్చే డబ్బురాదని నీ భయం–నీలాంటి నీచుడు నాకు అన్న అని చెప్పుకోడానికే అసహ్యం–నేను యీయనతో వెడుతున్నాను–నాదారికి అడ్డంవస్తే పర్యవసానం బాగుండదు–పదండి వెడదాం"

"రజియా బేటీ బాగా ఆలోచించుకున్నావా–పెళ్ళికాకముందే ఒకడితో వెళ్ళడం